యథేచ్ఛగా అక్రమ దందాలు

- ఇసుక, బెల్లం పట్టుకున్నా చర్యల్లేవు
- ప్రభుత్వ విప్ ఆదేశాలు బేఖాతర్
- అధికారులపై సొంత పార్టీ నాయకుల ఒత్తిడి

నర్సింహులపేట, డిసెంబర్ 25: మండలంలో రాత్రి ఆకేరువాగు ఇసుక అక్రమ రవాణా, తెల్లవారుజామున బెల్లం దందా కొనసాగుతూనే ఉన్నాయి. అధికారంతో కొందరు, అధికారులను అడ్డుపెట్టుకుని మరికొందరు అక్రమ దందాలు చేస్తూనే ఉన్నారు. ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రూనాయక్ ఆదేశాలు బేఖాతర్ అవుతున్నాయి. ఈనెల 14న ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్‌తోపాటు తొర్రూరు డీఎస్పీ, సీఐలు, ఎస్సైలతో మరిపెడ మండల కేంద్రంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇసుక, బెల్లం దందా చేసే వారిపై పార్టీలకతీతంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కానీ ఇసుక ట్రాక్టర్లు పట్టుకోగానే సొంత పార్టీ నాయకులే అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. అక్రమ దందాలను అరికట్టాల్సి ఉండగా కొమ్ముకాస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఆకేరువాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు పట్టుకుని కేసు నమోదు చేశారు. వివిధ ప్రాంతాల్లో నల్లబెల్లం, పట్టికను పోలీసులు దాడులు చేసినప్పటికీ వారి కళ్లుగప్పి అమ్మకాలు చేశారు. తీర పోలీసులు వచ్చేసరికి బెల్లం మూటలు పొలంలో వదిలేసి తప్పించుకున్నారు. చివరకు నాలుగు మూటలను పోలీసులు సీజ్ చేసినట్లు సమాచారం. రూప్లాతండా జీపీ హున్యతండా వద్ద కాబోయే ప్రజాప్రతినిధిగా చెప్పుకుంటున్న వ్యక్తితోపాటు నియోజకవర్గ నాయకుడిగా చెలామణి అవుతున్న మరోవ్యక్తి బెల్లం సరఫరా చేస్తూ పోలీసులను చూసి వాహనాన్ని పల్లెప్రకృతి వనంలో వదిలేసి నడుచుకుంటూ పొలం నుంచి వెళ్లినట్లు చర్చ జరుగుతోంది. అక్రమ దందాలు కొనసాగిస్తున్న నాయకులపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

తహసీల్దార్ ఆఫీస్ ఆవరణలో ఇసుక ట్రాక్టర్లు

ధాన్యం బస్తాలు మాయంపై ఫిర్యాదు

నర్సింహులపేట, డిసెంబర్ 25: కొనుగోలు కేంద్రంలో కాంటా పెట్టిన ధాన్యం బస్తాలు మాయం కావడంతో రైతు బుధవారం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మండలంలోని ముంగిముడుగులో ఐకేపీ కొనుగోలు కేంద్రంలో గోల్‌బోడ్కతండా జీపీకి చెందిన భూక్య శ్రీను తన పొలంలో పండిన వడ్లు తీసుకవచ్చి ఈనెల 21న 121 కాంటా తర్వాత కుప్ప వేసుకున్నాడు. నాలుగు రోజులుగా ఉదయం, సాయంత్రం వెళ్లి చేసుకుంటున్నాడు. బుధవారం వెళ్లి చూడగా నెట్, (కుప్ప)లో 7బస్తాలు తగ్గాయని, నిర్వాహకులను అడిగితే తమకు తెలియదని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. దీంతో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నాడు.

గురుకులాన్ని పరిశీలించిన మంత్రి

కొత్తగూడ, డిసెంబర్ 25: మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను బుధవారం రాత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పరిశీలించారు. విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో సరదాగా గడిపారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, లక్ష్య సాధన కోసం కృషి చేయాలన్నారు. ప్రభుత్వం మెరుగైన పౌష్టికాహారం అందిస్తోందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పలు చర్చిల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న మంత్రి సీతక్క

కురవి: కాంపల్లి కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసిందని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు

నర్సింహులపేట: కొనుగోలు కేంద్రంలో ధాన్యంపై కప్పిన టార్పాలిన్లు

కేసముద్రం: కొనుగోలు కేంద్రంలో ధాన్యంపై రైతులు కప్పుకున్న టార్పాలిన్లు

కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం

- జిల్లాలో రెండు రోజులుగా మోస్తరు వర్షాలు
- ధాన్యాన్ని కాంటా పెట్టి పది రోజులు
- మిల్లులకు తరలించేందుకు లారీలు రాక రైతుల ఇబ్బందులు
- వర్షాలకు తడిసిన బస్తాలు
- టార్పాలిన్లు కప్పినా కింది నుంచి ప్రవహించిన వరద

కురవి: కొనుగోలు కేంద్రంలో నీళ్లను తోడేస్తున్న రైతు

చిన్నగూడూరు: బస్తాల కింది నుంచి వస్తున్న వాన నీరు

బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో మంగళవారం రాత్రి నుంచి బుధవారం రోజంతా అకాల వర్షం కురిసింది. ప్రధానంగా గార్ల, బయ్యారం, కొత్తగూడ, గూడూరు మండలాల్లో మోస్తరు వాన పడింది. రెండు రోజులుగా జల్లులు కురుస్తుండగా రైతులు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసింది.

మహబూబాబాద్ రూరల్/ డోర్నకల్/ నర్సింహులపేట/ చిన్నగూడూరు/ బయ్యారం/ కురవి/ కేసముద్రం/ ఇనుగుర్తి, డిసెంబర్ 25: జిల్లాలోని నర్సింహులపేట, మరిపెడ, డోర్నకల్, తొర్రూరు మండలాల్లో కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన, బస్తాల్లో నింపిన ధాన్యం తడిసింది. టార్పాలిన్లు కప్పినప్పటికీ కింది నుంచి వరద ప్రవహించి బస్తాల్లో అడుగున ధాన్యం తడిసింది. డోర్నకల్ మండలం డోర్నకల్, బంజర, చిల్కోడు, వెన్నారం, పెరుమాండ్ల సంకీస, తోడేళ్లగూడెంలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పేరుకుపోయింది. వర్షం కురుస్తుండగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే కాంటాలు వేసి మిల్లులకు తరలించాలని కోరుతున్నారు.

నర్సింహులపేట మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కాంటాలు కాక నెల రోజులుగా పేరుకుపోగా, ప్రస్తుతం వాన జల్లులు కురిసి తేమ శాతం పెరిగి, మళ్లీ ఆరబోసుకోవాల్సి పరిస్థితి నెలకొంది. చిన్నగూడూరు మండలంలో కాంటా పెట్టిన ధాన్యం బస్తాలు పేరుకుపోగా వర్షానికి నిమ్ము ఎక్కడాయి. వాహనాల్లో మిల్లులకు తరలించే వరకు రైతులు వారం రోజులుగా కాపలాగా ఉంటుండగా ప్రస్తుతం తడిశాయి. బయ్యారం మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే పేరుకుపోయింది. ఈ క్రమంలో వర్షం కురిసి టార్పాలిన్లు కప్పినప్పటికీ కొన్నిచోట్ల తడిసి రైతులు నష్టపోయారు. సీరోలు మండలం కాంపల్లిలో ధాన్యాన్ని కాంటా వేసి పది రోజులవుతున్నా తరలించకపోవడంతో రైతులు బుధవారం ఆందోళనకు దిగారు. వాన జల్లులు కురుస్తున్నందున తడిసి నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు పుల్సాని వెంకటరెడ్డి, కేలోత్ శ్రీను, బానోత్ వీరన్న, రేపాల వీరన్న, చింతమల్ల నాగేష్, చింతమల్ల వీరేందర్, బానోత్ నాన్కు తెలిపారు. కేసముద్రం మండలంలోని కొనుగోలు కేంద్రాలకు గన్నీ బ్యాగులు సకాలంలో అందక, త్వరగా కాంటాలు పెట్టక, మిల్లులకు తరలించేందుకు లారీలు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సరిపడ సంఖ్యలో టార్పాలిన్లు అందుబాటులో ఉంచలేదు. దీంతో మంగళవారం రాత్రి వర్షానికి ధాన్యం, కాంటా పెట్టిన బస్తాలు తడిశాయి. టార్పాలిన్లు కప్పినవి కింది నుంచి నీరు ప్రవహించింది. కేసముద్రం సహకార సంఘం ఏర్పాటు చేసిన ఏడు కేంద్రాల్లో 8వేల బస్తాలు కొనుగోలు కేంద్రాల్లోనే ఉండిపోగా, ఇంకా సుమారు 32వేల బస్తాలు కాంటాలు వేయాల్సి ఉంది. ధన్నసరి సహకార సంఘం ఏర్పాటు చేసిన 5 కేంద్రాల్లో 7,377 బస్తాలు ఉండిపోగా, సుమారు మరో 22వేల బస్తాలు కాంటాలు కావాల్సి ఉంది. కేసముద్రంలోని 12కేంద్రాల్లో సుమారు మరో 54వేల బస్తాలు కాంటాలు నిర్వహించాల్సి ఉండగా, 15,377 బస్తాలు లారీలు రాక కొనుగోలు కేంద్రాల్లో నిలిచాయి. అధికారులను వివరణ కోరగా సివిల్ సప్లై అధికారులు ఆర్వో ఇవ్వలేదని తెలిపారు. ఇనుగుర్తి మండల కేంద్రంలో పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో ధాన్యం నెల రోజులుగా పేరుకుపోగా వర్షానికి తడిశాయి.

జిల్లాలో వర్షపాతం వివరాలు

కొత్తగూడ మండలంలో 9, గంగారం 5, బయ్యారం 8, గార్ల 3, డోర్నకల్ 7, కురవి 9, మానుకోట 5, గూడూరు 8, కేసముద్రం 11, నెల్లికుదురు 18, నర్సింహులపేట 19, చిన్నగూడూరు 9, మరిపెడ 15, దంతాలపల్లి 11, తొర్రూరు 13, పెద్దవంగర 4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

కేసముద్రం: తడిసిన ధాన్యం బస్తాలు

కొంటరనే నమ్మకం లేదు

22రోజుల క్రితం 115 బస్తాల ధాన్యం కొనుగోలు కేంద్రానికి తెచ్చిన. కాంటా పెట్టగా 46క్వింటాళ్లు అయ్యాయి. 13రోజులు కావస్తున్నా మిల్లులకు తరలించలేదు. వర్షాలకు ధాన్యం బస్తాలు తడిశాయి. ఇక్కడే ఉంచితే పూర్తిగా తడుస్తాయి. ప్రభుత్వం ధాన్యం బస్తాలను మిల్లులకు తరలిస్తుందనే నమ్మకం మాకు లేదు. అందుకే ట్రాక్టర్‌లో ఇంటికి తీసుపోతున్న. – ఇస్లావత్ రాజు, రైతు, పాతతండా, ఇనుగుర్తి

ఇంటికి తీసుకెళ్లేందుకు ధాన్యాన్ని బస్తాల్లో నింపుతున్న రైతు దంపతులు

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

మరిపెడ, నర్సింహులపేట తహశీల్దార్‌లు

మరిపెడ, డిసెంబర్ 25: ఆకేరు, పాలేరు వాగుల్లో ఇసుక అక్రమంగా రవాణా చేస్తే కఠినచర్యలు తప్పవని మరిపెడ, నర్సింహులపేట తహసీల్దార్లు సైదులు, నాగరాజు హెచ్చరించారు. బుధవారం స్థానిక విశ్రాంతి భవనంలో విలేకరుల సమావేశంలో ఎస్సై బీ సతీష్‌తో కలిసి ఆయా తహసీల్దార్లు మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఇసుక విక్రయం ఉంటుందని, అక్రమంగా రవాణా చేస్తే ట్రాక్టర్‌ను సీజ్ చేసి యజమానిపై కేసు నమోదు చేస్తామన్నారు. ఇండ్ల నిర్మాణం కోసం అధికారులు ధ్రువీకరించిన వారికి ఇసుక అనుమతులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల మండలంలోని మూలమర్రి తండాలో అక్రమ ఇసుకను రవాణా చేస్తున్న వారిని అడ్డగించిన రెవెన్యూ సిబ్బందిపై దాడికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపినట్లు తెలిపారు. అక్రమ ఇసుకను తరలిస్తున్న ప్రాంతాలను గుర్తించామని, ఇసుక తరలించకుండా ఆయా ప్రాంతాల్లో కందకాలు తవ్వించామని, రాత్రి వేళల్లో కందకాలు పూడ్చి రవాణా చేస్తున్నారని, అరికట్టేందుకు రెవెన్యూ సిబ్బందిని మండలంలోని మూలమర్రితండా, ఆనకట్ట తండా, ఉల్లేపల్లి గ్రామాల్లో నియమించినట్లు తెలిపారు.

మాట్లాడుతున్న తహసీల్దార్లు సైదులు, నాగరాజు

నూతన ఎస్సైకు సన్మానం

ఎస్సైని సన్మానిస్తున్న ఫెర్టిలైజర్స్ దుకాణాదారులు

గార్ల, డిసెంబర్ 25: నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రియాజ్ పాషాను బుధవారం పురుగుమందులు, ఎరువుల దుకాణదారుల అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. లింగాల ఉమేశ్, వీరన్న, నరేందర్, మనోజ్‌కుమార్, విద్యాసాగర్, హరీశ్ పాల్గొన్నారు.

అనాథలకు అండగా నిలవాలి

దుప్పట్లు అందజేస్తున్న టాటా ఏఐఏ ఉద్యోగులు

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 25 : అనాథలకు అండగా నిలవాలని టాటా ఏఐఏ మేనేజర్ జక్కుల సతీష్ అన్నారు. బుధవారం మండలంలోని సికింద్రాబాద్ తండాలో ఉన్న వృద్ధుల అనాథ ఆశ్రమంలో టాటా ఏఐఏ ఉద్యోగులు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అనేక మంది తమకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారని, వారిని తాము ఆదుకుంటామని పేర్కొన్నారు. డాక్టర్ రాము, విజయ, దైవకృప అనాథ ఆశ్రమం ఫౌండర్ బానోత్ లోకేశ్, టాటా ఏఐఏ లీడర్స్ వీరన్న, వెంకన్న, లక్ష్మణ్ పాల్గొన్నారు. కాగా, క్రిస్మస్ పండుగ సందర్భంగా బుధవారం పట్టణంలో వంద మంది నిరుపేదలకు సినీ కళాకారుడు జబర్దస్త్ రాజమౌళి దుప్పట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మనం చేసే ప్రతి పనిలోనూ దైవత్వం చూడాలన్నారు. సావిత్రి, భానుశ్రీ, రాఘవేంద్ర, పద్మ, వెంకన్న పాల్గొన్నారు.

సినీ దర్శకుడి జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేస్తున్న యువజన నాయకులు

దంతాలపల్లి, డిసెంబర్ 25: ప్రముఖ సినీ దర్శకుడు వంగ సందీప్‌రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం నిర్వహించారు. దంతాలపల్లికి చెందిన సినీ దర్శకుడు సందీప్‌రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం యువజన నాయకులు కేక్ కట్ చేశారు. యువజన నాయకులు చంద్రశేఖర్, యుగేందర్, యాకన్న, శ్రీను, యాకన్న పాల్గొన్నారు.

జాతీయ బేస్‌బాల్ పోటీలకు ఎంపిక

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 25 : ఈనెల 15 నుంచి 21 వరకు పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి సీనియర్ బేస్‌బాల్ పోటీలకు పలువురు ఎంపికయ్యారు. కల్వల మోడల్ స్కూల్ విద్యార్థి బాలాజీ, కురవి మండలం నేరడ మోడల్ స్కూల్ విద్యార్థి పవన్ ఎంపికైనట్లు జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు సంజీవ తెలిపారు. ఈనెల 26 నుంచి పంజాబ్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. జాతీయ స్థాయికి ఎంపికైన వారిని అసోసియేషన్ బాధ్యతలు అభినందించారు.

ధాన్యాన్ని వెంటనే తరలించాలి

గార్లలో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న నాయకులు

గార్ల, డిసెంబర్ 25: కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని సీపీఐ నాయకుడు జన్నయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కాంటా పెట్టిన ధాన్యం బస్తాలను లారీల్లో త్వరగా మిల్లులకు తరలించాలన్నారు.

రెగ్యులర్ చేస్తామని విస్మరించారు

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 25 : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే విస్మరించారని మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని తహసీల్దార్ ఆఫీస్ సెంటర్‌లో ధర్నాకు బీజేపీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్షా ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు రెగ్యులర్ చేసుకో వచ్చని, కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన వాటాను ఏటా ఇస్తుందన్నారు. మహంకాళీ వీరన్న, ఎస్ ఓలు, సీఆర్టీలు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఇనుగుర్తి, డిసెంబర్ 25: క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మండల కేంద్రంలోని షేకీనా ప్రార్థన మందిరంలో బుధవారం పాస్టర్ థామస్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ నాయకులు 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య, గండు నాగన్న, పింగిలి శ్రీనివాస్, పప్పుల వెంకన్న, గుండ్రపెల్లి దేవేందర్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పాస్టర్ థామస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, TALALA UMAMAHESWARI SREEVALLI W/o. TALALA VENKATESH R/o H.No: 31-3-783, Flat No. 304, Sri Datta Mansion, Parimala Colony, Road No. 10 Hanamkonda. 506370, T.G. Change my name from NANDIGAMA UMAMAHESWARI SREEVALLI to TALALA UMAMAHESWARI SREEVALLI for all purposes.

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎల్క్ట్రిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.

NT-326623

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

క్రీస్తు బోధనలు ఆచరణీయం

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి దయాకర్‌రావు

తొర్రూరు, డిసెంబర్ 25: యేసుక్రీస్తు బోధనలు అందరికీ ఆచరణీయమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం తొర్రూరు పట్టణంలోని చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి, క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు చేసే సాయం ఎల్లప్పుడూ గుర్తుంటుందని, సాయం చేసిన వారికి దేవుడు అన్నీ కల్పిస్తాడని తెలిపారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పాలనలో పండుగలు ఎలా ఉండేవో.. ఇప్పుడు ఎలా ఉన్నయో ప్రజలు గుర్తుచేసుకోవాలన్నారు. నాడు క్రిస్మస్‌ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించిందని, అధికారికంగా వేడుకలు నిర్వహిస్తున్న ఏకైక రాష్ట్రం దేశంలో తెలంగాణ మాత్రమేనన్నారు. గతంలో చర్చిలు, మసీదులు, ఆలయాలకు ఎమ్మెల్యే నిధులు ఇచ్చే అవకాశం కేసీఆర్ కల్పించారని పేర్కొన్నారు. ప్రతి పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకునేలా ప్రోత్సహించారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో నాటి పరిస్థితి లేదన్నారు. కాగా, గుర్తూరుకు చెందిన బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రతినిధి మేరుగు దిలీప్ – సింధూజ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. జడ్పీ మాజీ ఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సీతారాములు, శ్రీనివాస్, ప్రదీప్‌రెడ్డి, జైసింగ్ పాల్గొన్నారు.

ధాన్యం తరలింపులో నిర్లక్ష్యం తగదు

కొత్తగూడ, డిసెంబర్ 24: కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని తరలించడంలో అధికారుల నిర్లక్ష్యం తగదని మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. మండలంలోని గుండం, తిమ్మాపురంలో అఖిల భారత యునైటెడ్ రైతు సంఘం (ఏఐయూకేఎస్) కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై ప్రసంగించారు. మండలంలో ధాన్యాన్ని తరలించేందుకు సంచుల కొరత తీవ్రంగా ఉందని, లారీలు సరిగా రావడం లేదని తెలిపారు. వాన చిరుజల్లులతో కల్లాల వద్ద ధాన్యం ఆరబోసిన రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. అఖిల భారత సమాఖ్య రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పూణెం ప్రభాకర్, అఖిల భారత యునైటెడ్ రైతు సంఘం జిల్లా నాయకులు ఈక భిక్షం, ముద్రబోయిన కొమ్మాలు, రామ్మూర్తి పాల్గొన్నారు.

పోలీసులు ప్రజా సమస్యలను పరిష్కరించాలి

పోలీస్‌స్టేషన్‌లో నిబ్బంది దుస్తులు, సామగ్రి పరిశీలిస్తున్న డీఎస్పీ కృష్ణకిశోర్

పెద్దవంగర, డిసెంబర్ 25: ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు పోలీసులు పనిచేయాలని డీఎస్పీ కృష్ణకిషోర్ అన్నారు. బుధవారం పోలీస్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిసరాలు, రికార్డులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు ఎస్సై క్రాంతికిరణ్‌ను అడిగి తెలుసుకున్నారు. పోలీసుల దుస్తులు, పెట్టెలు, వారు విశ్రాంతి తీసుకునే బ్యారక్‌లను పరిశీలించారు. స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మండల సరిహద్దు గ్రామాలతో కూడిన వ్యూ పటాన్ని, రికార్డులు, పోలీసు పరేడ్ చూశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేరాలను నియంత్రించాలన్నారు. గ్రామాల్లో, పరిసర ప్రాంతాల్లో అపరిచితులు సంచరిస్తే 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. తొర్రూర్ సీఐ జగదీశ్ ఉన్నారు.

నిరుపేదలకు కాంగ్రెస్ చేసిందేమీ లేదు

మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్

మాట్లాడుతున్న మాజీ ఎంపీ సీతారాంనాయక్

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 25 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది గడుస్తున్నా నిరుపేదలకు ఎలాంటి లబ్ధి చేకూరలేదని మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి అహంకార మాటలతో పాలన సాగిస్తూ, నిరుపేదల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేయిస్తున్నాడని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించారని పేర్కొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఇందు భారతి, శ్యామ్ లోయ, మురళీ, సతీష్, వెంకన్న పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నెల్లికుదురు: క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్

నమస్తే, నెట్‌వర్క్, డిసెంబర్ 25: క్రిస్మస్ వేడుకలు బుధవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ నెల్లికుదురు మండల కేంద్రంలోని ఇంటీరియల్ బాప్టిస్టు చర్చి, ధరావత్ మంగ్యాతండా, కేసముద్రం మండలం ఎన్‌టీఆర్ నగర్, బడితండా, బ్రహ్మంగారి తండాలోని చర్చిల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నాక కేక్ కట్ చేశారు. నెల్లికుదురు మండలంలో నాయినీ సత్యపాల్‌రెడ్డి, కాసం లక్ష్మా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడళ్ల యాదవ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు బాలాజీనాయక్, పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్, మాజీ వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేశ్, యూత్ అధ్యక్షుడు మద్ది రాజేశ్, కేసముద్రం మండలంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్‌రావు, కాంగ్రెస్ నాయకులు బండారు వెంకన్న, రావుల మురళి, బాలునాయక్, బానోత్ వెంకన్న, ఫాస్టర్ పిల్లి కుమారస్వామి, రాజు, ఐలయ్య ఉన్నారు. మరిపెడ మండలంలోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకల్లో క్రైస్తవులు యేసుక్రీస్తును కీర్తిస్తూ పాటలు పాడారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. పాస్టర్లు రామడుగు

బయ్యారం : కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

మహేందర్, భాస్కర్, రామాచారి, దావీద్, దైసహాయం, పాల్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గార్ల మండలం పినిరెడ్డిగూడెం సుందరయ్య కాలనీలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. మహబూబాబాద్ పట్టణంలోని బిలివర్స్ చర్చి, షరోన్, ఎల్షదాయి చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎల్షదాయి చర్చిలో ఎమ్మెల్యే మురళీనాయక్ హాజరయ్యారు. వార్డు కౌన్సిలర్లు, వీరన్న, శారద, మంజుల పాల్గొన్నారు. నర్సింహులపేట మండల కేంద్రంలో క్రిస్మస్ ర్యాలీలో బీఆర్ఎస్ నాయకుడు ఎండీ ఖాజ మియా పాల్గొన్నారు. మండలకేంద్రంలో పాటు కౌసల్యదేవిపల్లి, కొమ్ములవంచలోని చర్చిల్లో కేక్ కట్ చేసి పేదలకు పాస్టర్లు బట్టలు పంపిణీ చేశారు. తొర్రూరు, పెద్దవంగర మండలాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కే